20. 6. 52

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయదినపత్రిక

గోలకొండ పత్రిక

Regd No. 45 స్థాపితము 1925 సంపాదకుడు — ఏ. నరోత్తమరెడ్డి ఎం.ఏ

గోలకొండ దినపత్రిక
చందా వివరములు

సంవత్సరానికి	రు. 25-0-0	30-0-0
ఆరుమాసములు	,, 13-0-0	15-8-0
మూడు మాసములు	,, 7-0-0	[illegible]
[illegible]	0-1-4	

మేనేజరు
గోలకొండ పత్రిక

క్రొత్త సరుకు దిగుమతి అయినది.
బెంగుళూరు సిల్కు చీరెలు.
మైసూరు సిల్కు మరియు జార్జెట్ చీరెలు పోలీసులు.
తమరికి కావలసిన రంగులున్నవి.
బూల్‌చంద్ అండ్ కో
సిల్కు హౌజెస్
ఆబిడ్స్‌రోడ్ — టెలిఫోన్: 4233
(Charry)

సంపుటము 5 | 10109/ | హైదరాబాదు-దక్కన్ శా. శ. 1874 సందనసామ సం॥ జ్యేష్ఠ బ॥ 3 (20-6-1952) శుక్రవారము | సంచిక 140

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల పోటీప్రభుత్వం

అక్రమంగా భూముల పంపిణీ భూపతిదాల పరిష్కారం

హైదరాబాద్, జూన్ 19

కమ్యూనిస్టులకు పెట్టనికోటగా చెప్పబడుతున్న నల్లగొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పోటీ ప్రభుత్వం నడుస్తున్నటుల తెలుస్తుంది.

ఈ పోటీ ప్రభుత్వపు డిప్యూటీ కలక్టరు డిప్యూటీ పోలీస్ కూడా అంటెండెంట్‌గా చెప్పబడే సోషలిస్టు నరసరెడ్డిగారలు ఏర్పాటు చేయబడుటతో యీ ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని వివరాలు బయటపడినవి. దీని ప్రధాన కార్యక్రమం ఈ ప్రభుత్వ అనుయాయులకు పేద భూహీన కుటుంబములకు ప్రజలచే బాయికాట్ చేయబడిన ప్రభుత్వం మరియు జమీందార్లభూములను అక్రమంగా పంచడం భూ వివాదాల పరిష్కరించడమై ఉన్నది.

పోటీ ప్రభుత్వపు డిప్యూటీ కలక్టరుగా చెప్పబడే సోషలిస్టు అక్రమముగా పొందిన భూముల పంచుతుండగా అరెస్టు చేయబడినాడు. ఇతనిని స్టేషన్ తరలించారు అతనికారాన్ని ఖాతరుచేయక అతని స్వంత భూములను లాగకోనుచూచారు. ఇక అరెస్టు చేయబడిన రెండవ వ్యక్తి నరసరెడ్డి పోలీ డిప్యూటీసూపరింటెండెంట్‌గా పనిచేస్తూ తన ప్రభుత్వపు ఆజ్ఞలను ప్రజలు శిరసావహించాలని బలవంతం చేస్తున్నాడట.

ఈ పోటీప్రభుత్వపు వ్యక్తిత్వ చాలా కట్టుదిట్టంగాఉండి గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్నదని అక్కడ ఆసక్తిగా చదివేవారు నిర్ఘాంతపోలు చేయబడుతున్నారని తీలో మంత్రులు రెవెన్యూ పోలీస్ అధికారులు వగైరా కలరని అధికారికవర్గాలు సూచిస్తున్నాయి. ఈ ప్రాంతాలలో పోటీ ప్రభుత్వం వల్ల ప్రజలలో భయభ్రాంతులు వ్యాపించాయని వారే పేర్కొనవలసిన వనిలేదు.

ఎ. ఎస్. ఎస్.

అరెస్టయిన సత్యాగ్రహులు

జైలు కస్టడీలో రిమాండ్ చేయబడ్డారు

హైదరాబాద్, జూన్ 18

నాంపల్లి ఆహారధాన్యాల గోదాములపైకి దాడి వెడలిన సందర్భంలో అరెస్టు గావబడిన ఐదుగురు సోషలిస్టు సత్యాగ్రహులు నేడు హైదరాబాదు సిటీ మెజిస్ట్రేట్ జైలు కస్టడీలో రిమాండ్ చేయ బడ్డారు.

అరెస్టు అయిన ఐదుగురు శ్రీయుతులు ఎస్. ఆర్. అంబియల్, వెంకటనారాయణ, జాన్ కిరాంనాయుడు. అబ్దుల్ రహమాన్, మహేశ్వర్ ప్రసాద్ గారలు. వీరిలో నాయకుడు శ్రీ ఎస్. ఆర్. అంబియల్ పేరు పత్రికలలో రామదయాల్ అని తప్పుగా ప్రకటింపబడింది. శ్రీ అంబియల్ సోషలిస్టుపార్టీలో ప్రముఖుడు.

ఈ ఐదుగురు సత్యాగ్రహులను పెంగ్రల్ జైలులో ఉంచారు.

మైసూరు ఎసెంబ్లీ స్పీకర్‌గా

హెచ్. సిద్దయ్య ఎన్నిక

బెంగళూరు, జూన్ 19

మైసూరు ప్రభుత్వ మాజీ రెవెన్యూ మంత్రి హెచ్. సిద్దయ్య నూతన మైసూరు రాష్ట్ర ఎసెంబ్లీ స్పీకరుగా ఎన్నికయ్యాడు. ఇతనితో పోటీచేసిన సోషలిస్టు అభ్యర్థి ఎస్. గోపాలగౌడ్ ఓడిపోయాడు.

బొంబాయి మాజీ ముఖ్యమంత్రి

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇండియా హైకమీషనర్‌గా నియామకం

న్యూఢిల్లీ, జూన్ 19

బొంబాయి రాష్ట్రపు మాజీ ముఖ్యమంత్రి బి. జి. ఖేర్, వి. కె. కృష్ణమీనన్ స్థానే లండన్‌లోని ఇండియా హైకమీషనర్‌గా నియమింపబడినారు. ఈనెల ఆఖరు వారములో ఖేర్ లండన్‌కు బయలుదేరి జులైమధ్యలో తమ నూతన కార్యభారాన్ని స్వీకరింపగలరు.

భారతప్రభుత్వ విదేశాంగ మంత్రిగారు ఒక ప్రకటన విడుదలచేస్తూ కొన్ని వైల్లడిచేస్తున్నది. ఈ ప్రకటనలో ఇండియాలో బ్రిటిష్ హైకమీషనర్‌గా నియమింపబడిన అల్గాండర్ క్లటరుబక్ అక్టోబరు పదిహేడు భారతదేశం తమ ఉద్యోగాన్ని స్వీకరించవలసిన తెలుపుతున్నది.

సంఘసేవకులకు

అరదండలు

అశోక మెహతా నిరసన

బొంబాయి, జూన్ 18

సోషలిస్టు సత్యాగ్రహులకు అరదండలు తగిలించే డాక్టర్ సోషలిస్టు కార్యదర్శి అశోక మెహతా ఒక ప్రకటనద్వారా నిరసించాడు.

ఈ విషయమై అశోక మెహతా బొంబాయి ముఖ్యమంత్రిని కలుసుకొని సమస్యను ఆయన విచారిస్తానని తెలిపారట. ఈలోగా మహారాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ దత్తాత్రయ్ నేను కూడా అరెస్టుచేసినప్పుడు అరదండాలు బిగించినట్లు మెహతాకు తెలియచ్చింది.

మిల్లుల్లోని ప్రభుత్వ స్టాకులు

కొన్ని నిబంధనలతో సాధారణ మార్కెటులో అమ్మడాని కేర్పాట్లు

మద్రాసు, జూన్ 18

ప్రభుత్వం భాగాపై మిల్లువారివద్ద గల బియ్యం స్టాకులను మామూలు మార్కెటులో అమ్మడం పనికిరాదన్న నిషేధాన్ని డీకంట్రోల్ ఫలితంగా మద్రాసుప్రభుత్వం ఎత్తివేసింది. కాని ఆస్టాకులు సాధారణ మార్కెటులో అమ్మబడడానికి కొన్ని నిబంధనలు లుంచబడ్డాయి. అవి: ప్రభుత్వభాగాపై గల స్టాకులను యితరమార్కెటు స్టాకులతో కలుపరాదు, గవర్నమెంటు స్టాకులను వేరేలెక్కలు ప్రాయాలి, మిల్లువారు వారిస్టాకులను ప్రభుత్వంచే పరిశీలించడానికి ఉంచాలి.

ప్రభుత్వ స్టాకుల్ని సాధారణ మార్కెటులో అమ్మరాదన్న నిషేధం తొలగకపోతే వాణిజ్యం దెబ్బతినగలదన్న అభిప్రాయాన్ని మిల్లువారు తెలియచేసినందున ప్రభుత్వంపైమార్పు కావించింది

మిల్లువారు ప్రభుత్వంపెట్టిన నిబంధనలకు కట్టుబడి ఉంటారని బియ్యం ధర పెచ్చుదలను అరికట్టి డీకంట్రోలు పథకాన్ని జయప్రదం కావిస్తామని హామీ యిచ్చారు.

కాశ్మీర్ రాజరికం భవిష్యత్తు నిర్ణయం

ఢిల్లీలో జూన్ 26 వ తేదీన త్రైపాక్షిక సమావేశం

కొత్తఢిల్లీ, జూన్ 19

కాశ్మీర్ రాజరిక భవిష్యత్ నిర్ణయానికి ఈ నెల 26 వ తేదీన ఢిల్లీలో త్రైపాక్షిక సమావేశం జరుగగలదు.

ప్రధాని నెహ్రూ కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా కాశ్మీర్ పరిపాలకుడు యువరాజు కరణ్ సింగ్ ఈ చర్చలలో పాల్గొంటారు. కాశ్మీర్ సంస్థానం మాజీ పరిపాలకుడు మహారాజా హరిసింగ్‌గూడా ఈ సమావేశానికి హాజరుకావచ్చునని తలచబడుతున్నది.

కాశ్మీర్ రెవెన్యూమంత్రి ఎస్. పి. చేగ్‌గారు కత్వాన ప్రాథమిక సంప్రదింపుల జరిపిన సందర్భంలో ప్రతినిధివర్గం వెళ్ళి యితరత్రా యువరాజు కరణ్ సింగ్ కొత్తఢిల్లీలోని ఐజ చేశాడు. కాశ్మీర్ ప్రభుత్వం తీసుకొంటున్న [illegible] సన్నద్ధంలో కాశ్మీర్ రాజ్యాంగ సమస్యల ప్రధాని నెహ్రూ మౌలానా ఆజాద్ గోపాల స్వామి అయ్యంగార్ గారలు చర్చించారని కేంద్రప్రభుత్వం ఇట్టి ప్రధాన విషయంపై తీవ్రంగా ఆలోచించగాని ఒకనిర్ణయానికి రాబోదని తెలుస్తున్నది. భారతప్రభుత్వంతో కాశ్మీరు ప్రతినిధి వర్గం జరిపిన సంప్రదింపులను గూర్చిన వివరాలు ఎట్టివి బైటికి రాలేదు. ఉభయ పక్షాలు సంప్రదింపుల ఇంతవరకు రహస్యంగానే ఉంచినవి. కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వ మంత్రులు మాత్రప్రాయంగా సుముఖాన్ని ప్రకటించినటుల ఉన్నతవరాలు భావిస్తున్నవి. మొదటి అయిదు పదవత్సరాలకుగాను కాశ్మీరు అధినేతగా యువరాజా కరణ్ సింగ్‌ను ఎన్నుకొనడానికే కాశ్మీరు ప్రతినిధులు అంగీకారాన్ని తెలిపినట్లు తెలియవచ్చింది.

కాశ్మీర్ నిరసన ప్రదర్శనలు

హిందూమహాసభచే 26వ తేదీన పార్లమెంటు భవనంముందు

న్యూఢిల్లీ, జూన్ 19

ఢిల్లీరాష్ట్ర హిందూమహాసభ ఆధ్వర్యాన జూన్ 26వ తేదీన ఉదయం 8 గంటలకు పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు జరుగుతాయి. ఆరోజున పార్లమెంటులో కాశ్మీర్ విషయమై చర్చలు జరుపబడగలవు.

డోగ్రా రాజవంశానికి చెందినవారు వంశిక పరిపాలనను రద్దుపరచాలని, వేరే పథకాన్ని నిర్ణయించుకోవాలని కాశ్మీర్ రాజ్యాంగ పరిషత్ కావించిన నిర్ధారణకు నిరసనగా యీ ప్రదర్శనలు ఉద్దేశించబడ్డాయి.

ఈ ప్రదర్శనకు ఢిల్లీరాష్ట్ర హిందూ మహాసభాధ్యక్షుడు ఎం. ఎల్. ఎ అయిన ప్రొఫెసర్ రాంసింగ్ నాయకత్వం వహిస్తాడు. ఈ సందర్భాన జరిగే సభలో డా॥ ఎస్. పి. ఖుర్రే (ఎం. సి), ఎస్. సి. ఛటర్జీ (ఎం. పి), శ్రీ వి. జి. దేశపాండే (ఎం. జి)లు ఉపన్యసిస్తారు.

మహబూబ్ కళాశాల భవన సమస్య

బొల్లారంలోని నిజాంభవనం యివ్వాల్సిందిగా అభ్యర్థన

హైదరాబాద్, జూన్ 18

శ్రీజె. శి- ముత్యాలరావు, ఎం.ఎల్.ఏ (కాంగ్రెసు- సికింద్రాబాదు) గారు మ.భు.శ. రాజప్రముఖులకు ఒక లేఖ వ్రాస్తూ బొల్లారంలో ఉన్న "కోటి-ఆఫీసు" భవనాన్ని మహబూబ్ కళాశాలకు యివ్వవలసిందని ఇప్పుడు కలాపాల తరగతులు రెండు అద్దెభవనాలలో నడుస్తున్నవని పేర్కొన్నారు

ఆయనింకా ఇలా అంటున్నారు. "ఫస్టుగ్రేడు కళాశాలకు అది ఆకర్షణీయమైన [illegible] మీద ఒకప్పుడు రాజకుమారులకు పాఠశాలను నడపడానికి ఈభవనాన్ని ఎన్నుకోవడం జరిగింది. నగరజీవితం లోని గొడవకు దూరంగా ఉండడంవలన యిది విద్యావిషయాలకు బాగా తగి ఉంటుంది. ఫస్టుగ్రేడు కాలేజీ అన్ని సెక్షనులు సులభంగా పట్టగలిగినంతగా ఈభవనం చాల పెద్దది.

ఈ ప్రదేశానికి కారు, రైలు సదుపాయాలున్నాయి. హాస్టల్‌ను నిర్మించడానికి కూడ చక్కని ప్రదేశము ప్రక్కనే ఉంది. అందువలన కళాశాల అత్యుత్తమమయిన నివాస విద్యా సంస్థ కాగలదు. భవనం చుట్టూ ఉన్న నువిశాలభాగాన్ని విద్యార్థులకు మంచి ఆటస్థలంగా మార్చవచ్చును"

"స్టేటులో విద్యాభివృద్ధికి పనిచేయగించుటకుగాను హైదరాబాదు ప్రభుత్వానికి ఈ భవనాన్ని బహుమతిగా యివ్వవలసిందని మిత్రుల్ని విజ్ఞప్తిపూర్వకముగా అభ్యర్థిస్తున్నాను."

డాక్టర్ రాధాకృష్ణన్ కాశ్మీర్ రాక

శ్రీనగర్, జూన్ 19

భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నిన్న విమానంలో ఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు. ఆయన పరిశోధనలు కాశ్మీరులో ఉంటారు. విద్యాసాధ్యయంలో ప్రధాని షేక్ మహమ్మదబ్దుల్లా రాధాకృష్ణన్‌కు స్వాగతమిచ్చాడు.

డాక్టర్ రాధాకృష్ణన్ తిరిగి 28 న ఢిల్లీవస్తారని తెలుస్తున్నది.

బిహార్‌లో ధాన్య రవాణా నిషేధాలు రద్దు

పాట్నా, జూన్ 18

బిహార్‌లోని కొన్ని ప్రాంతాలలో ఆహార ధాన్యాల రవాణాపై నిషేధాన్ని తొలగిస్తూ క్రొత్త ఆహారధాన్యాన్ని రేపు బిహార్ లెజిస్లేచర్ అసెంబ్లీలో ఆహారమంత్రి పండిత హరిహరనాథ్ మిశ్రా ప్రకటించారు.

కాని బియ్యం, పప్పు మీద మాత్రం కొంత నిర్బంధము ఉండగలదు.

బి. డి. యస్. వర్కర్ దురంతం

శ్రీనివాసచారిని నేకి మహమ్మద్ ఉదంతం

హైదరాబాదు, జూన్ 18

సోషలిస్టుపార్టీ వారు అందజేసిన వివరాలనుబట్టి ఆర్మూరులోని బి. డి. యస్. వర్కర్ షేక్ మహమ్మద్ జూన్ 8 వ తేదీన ఒకపథకంలో మాట్లాడుటకు మోర్టాడ్ గ్రామానికి వెళ్ళారు. అక్కడ తాగివేడ్రప్రాగుచేసుకొనే ఒక జనస్త్రీని బాధించుటకువూనుకొన్నాడు. ఆస్త్రీ ఒంటరిగా వుండటం చూసి అతడు బలవంతం చేయడానికి సిద్ధపడ్డాడు కాని గ్రామస్తులు సమయానికొచ్చి ఆ స్త్రీని రక్షించారు. ఈ విషయం జిల్లా పోలీస్ సూపరింటెండెంటుకు తెలియజేయబడింది.

(ఎ. ఎస్. ఎస్.)

పాకిస్థానుకు ఇండియా బొగ్గు

ప్రతినెలా 120 వేలటన్నుల సరఫరా

కలకత్తా, జూన్ 18

పాకిస్థాన్ భారతదేశం నుండి బొగ్గు సప్లయి అవుతూ ఉండేందుకు గాను రేగి పాకిస్థాన్ భారతదేశాల మధ్య ఒడంబడిక జరిగింది. ప్రస్తుతి అగ్రిమెంటు ప్రకారం పాకిస్థాన్‌కు నెలకు 5 ఓడలనిండా, 125 వాగన్ల నిండా బొగ్గు సప్లయి అవుతుంది. అంటే నెలకు 120000 టన్నులబొగ్గు పాకిస్థాన్‌కు భారతదేశం సప్లయి చేస్తుంది.

పాకిస్థాన్‌కు సప్లయి చేసేందుకు తగినన్ని వాగన్లు భారతప్రభుత్వం వద్ద లేనందున బొగ్గు గనులవద్దనే స్టాకును తీసుకొని ట్రక్కులద్వారానూ, పడవల ద్వారానూ తూర్పు పాకిస్థానుకు చేర్చడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించింది.

సేవా మార్గమే జాతి అభ్యున్నతికి త్రోవ

హింసాదౌర్జన్యాలు, పోటీ ప్రభుత్వాలవల్ల ప్రయోజనం శూన్యమని స్వామీజీ

నల్లగొండ జూన్ 18

"ప్రజల దారిద్ర్యాన్ని పారద్రోలడానికి సుఖ సంతృప్తులను కలుగచేయడానికి, సేవపరస్పర సహకారం అనే ఆయుధాల ఉపయోగించడంవల్ల సాధింపవచ్చును. కాని అరాజకాన్ని సృష్టించడవల్ల, హింసావాదంవల్ల కాదు."

నల్లగొండ నివాళ్లలోగల అన్నగళ్లు గ్రామంలో గడచిన సోమవారము ప్రజల్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామీ రామానందతీర్థ ప్రసంగిస్తూ పై విధముగా ఉపన్యసించారు. కమ్యూనిస్టులనబడే వారు తమప్రాంతంలో ఎట్టి ఘోరాలను అత్యాచారాలనజరిపారో తాము బాగా ఎరుగుదునని, ప్రజల పాక్షులనురక్షించి వారికొరకు పోరాడగలమని ఎదురొమ్ముజూపి పిరుచుకొంటూ వచ్చిన వీరు ప్రజాక్షేమాన్ని ఏమీ సాధింపలేక పోయినారని స్వామీజీ అన్నారు. "నల్లగొండలోని చిల్లపల్లి ఆశ్రమంలో అయిదుమాసాల పాటు నేను ఉన్నాను. ఈ ప్రాంతాలలో జరిగిన దోపిడీలు, హత్యలు గృహదహనాలు ఒక్క జమీందార్లు ధనికులవరకే పరిమితం కాలేదు. ఈ అత్యాచారాలన్నిటికీ అమాయకులైన సాధారణ ప్రజలు బలి అయినారు. హింసఅనేది అది పేదపై జరుపబడినా ధనికునిపై జరుపబడినా ఖండింపదగినదేనని. శాంతికాముకులగు ప్రజలు ఇట్టి అసాంఘిక చర్యల సహింపరు, ప్రజలలో ఒకవర్గం వారు పాల్గొంటిన ఇట్టిచర్యలు ఎందరి బాధలనో అధికం చేసినవి. ప్రజా ప్రభుత్వానికి శాంతి భద్రతల పరిపాలనకై అసాంఘికుల అణచవలసివచ్చినది." అని స్వామీజీ అన్నారు. స్వామీజీ తెలంగాణా కమ్యూనిస్టుల చర్యలు ఆత్మగౌరవం గల ఏజాతి కూడా సహింపజేశేట్టివని వీరు విదేశీయ సామ్రాజ్యానికై తోడ్పడుతున్నారని అన్నారు- "అధికారములో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలును చేకూర్చడానికై ప్రయత్నిస్తున్నది. జాతి నిర్మాణకార్యక్రమాలలో ప్రభుత్వానికి ప్రజలు తోడ్పడాలి. శాంతి సహకారాలతో సేవాభావంతో ప్రజలకు సౌకర్యాలను ఇనుమడింపచేయ వచ్చును, తుపాకులతోప్రజలను బెదరించి విప్లవాన్నీ శాంతిస్థాపనను చేయలేరు."

తెలంగాణా కొన్ని భాగాలలో నడుస్తున్న పోటీప్రభుత్వాన్ని ప్రస్తావిస్తూ చట్టబద్ధమయిన చర్యలను అనుసరించడమేతగునని ప్రభుత్వం అక్రమ చర్యల అణచి వేయగలదని స్వామీజీ అన్నారు. "నల్లగొండలోని చిల్లపల్లి ఆశ్రమంలో అయిదుమాసాల పాటు నేను ఉన్నాను. ఈ ప్రాంతాలలో జరిగిన దోపిడీలు, హత్యలు గృహదహనాలు ఒక్క జమీందార్లు ధనికులవరకే పరిమితం కాలేదు. ఈ అత్యాచారాలన్నిటికీ అమాయకులైన సాధారణ ప్రజలు బలి అయినారు. హింసఅనేది అది పేదపై జరుపబడినా ధనికునిపై జరుపబడినా ఖండింపదగినదేనని. శాంతికాముకులగు ప్రజలు ఇట్టి అసాంఘిక చర్యల సహింపరు, ప్రజలలో ఒకవర్గం వారు పాల్గొంటిన ఇట్టిచర్యలు ఎందరి బాధలనో అధికం చేసినవి. ప్రజా ప్రభుత్వానికి శాంతి భద్రతల పరిపాలనకై అసాంఘికుల అణచవలసివచ్చినది." అని స్వామీజీ అన్నారు. స్వామీజీ తెలంగాణా

బడ్జెటుపై సాధారణ చర్చ సమాప్తి

హైదరాబాద్, జూన్ 19

1952-53 సంవత్సరపు బడ్జెటుపై నేటితో సాధారణచర్చ ముగిసింది. ముఖ్యమంత్రితోసహా ముగ్గురు మంత్రులు నేటి బడ్జెటుచర్చలలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు ప్రతిపక్షాలవారు బడ్జెటు నిర్మాణాత్మకంగా కాక కుక్కవిత్తర్ చేస్తున్నందుకు విచారాన్ని తెలుపుతూ వారి విమర్శలలో అర్థంలేదని అన్నారు. కాల్పనిక బడ్జెటుకు దీనికి దూరపు ఉన్నదని పోలీస్ వ్యయం హెచ్చుమోతాదులో ఉన్నా దీనిలో సగుణాలు లేకపోలేదని కష్టనష్టాలు పన్నులు రద్దుచేయబడి జాతి నిర్మాణ కార్యక్రమాలకు తగు మొత్తం కేటాయింపబడిందని సూచించారు. ప్రతిపక్షాలవారు సిద్ధాంతరీత్యా గల విభేదాలవల్ల బడ్జెటును మాత్రమే ఏకదృష్టితో చూడలేక పోయినా ప్రజలకు దీనివల్ల లాభంవస్తుందా లేదా ఆలోచించాలని కోరారు.

తెలంగాణాలో ఇంకా అసాంఘిక చర్యలు అక్కడక్కడ జరుగుతున్నట్టుల తమకు వర్తమానం అందుతున్నదని ఈ పరిస్థితుల్లో పోలీస్ వ్యయాన్ని సిబ్బందిని ప్రభుత్వం తగ్గించలేదని ముఖ్యమంత్రి సూచించారు.

ప్రభుత్వం ప్రజల ఆస్తి పాస్తులకు ప్రాణాలకు తగిన రక్షణనిచ్చి శాంతి భద్రతల పరిపోషించవలసి ఉన్నదని ప్రభుత్వానికి కొంత అవకాశమిచ్చి దాని చర్యల పరిశీలించుమని కోరారు.

ప్రభుత్వంతో సహకరిస్తే ప్రతిపక్షాల వారు ప్రజల సంక్షేమానికి ఎంతో తోడ్పడగలుగుతారని ఊరికేవిమర్శించి నందువల్ల లాభంలేదని అన్నారు.

మిగులు, తరుగు రాష్ట్రాలమధ్య రవాణా

తన కిష్టంలేదని మధ్యప్రదేశ్ ఆహార మంత్రి

నాగపూర్, జూన్ 18

ఆహారధాన్యాలు వివిధ రాష్ట్రాలమధ్య యిచ్చపచ్చినట్లు రవాణా కాకుండడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించబోదని మధ్యప్రదేశ్ ఆహారమంత్రి దీనదయాళ్ గుప్త పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నాడు.

మిగులు, తరుగు రాష్ట్రాలమధ్య ఆహారధాన్యాల రవాణానుగురించి యిటీవలకేంద్రఆహారమంత్రి కిద్వాయి కావించిన ప్రకటనను ఆయనవ్యతిరేకించారు.

ఆహార విధానాన్ని గురించి రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించే దుకు కిద్వాయి యీ నెలాఖరుకు నాగపూర్ వస్తున్నాడు.

ఇండియాలో బ్రిటిష్ హైకమీషనర్

న్యూఢిల్లీ, జూన్ 19

భారతదేశంలోని బ్రిటిష్ హైకమీషనర్‌గా అలెగ్జాండర్ క్లట్టర్‌బక్‌ను ఇంగ్లండురాణి ఎలిజబెత్ నియమించినట్లు న్యూఢిల్లీలోని బ్రిటిష్ సమాచార సంస్థద్వారా తెలుస్తున్నది.

అలెగ్జాండర్ క్లట్టర్‌బక్ తనక్రొత్త పదవిని అక్టోబరు నెల మొదట్లో స్వీకరిస్తాడు. క్లట్టర్‌బక్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలోని బ్రిటిష్ హైకమీషనరుగా ఉంటున్నాడు. కామన్వెల్తు వ్యవహారాలశాఖ డిప్యూటీ అండరు సెక్రటరీ సర్ స్టీఫన్ హోమ్స్ ఆస్ట్రేలియాకు హైకమీషనరుగా నియమింపబడ్డాడు.

మైసూరులో కూడా కంట్రోల్లర్దు?

బెంగళూరు, జూన్ 18

మైసూరురాష్ట్ర ఆహారవిధానాన్ని గురించి, ఆహార పరిస్థితిని గురించి కేంద్రంతో చర్చించే నిమిత్తం మైసూరు ఆహారమంత్రి శ్రీ హెచ్. సిద్ధరప్ప నేటి ఉదయం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఒక్క బెంగుళూరులోతప్ప మైసూరంతటా కంట్రోళ్ళు రద్దు చేయడానికి మైసూరు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది. శ్రీ సిద్ధప్ప ఢిల్లీనుండి వచ్చిపోవుటకు, కాంగ్రెస్ శాసనసభాపార్టీతో చర్చించిన పిమ్మటను అంతిమ నిర్ణయం తీసుకోబడగలదట.

తెలుగుతోరణము.

గవర్నమెంటు స్కూల్ సిలబస్ ననుసరించి తొమ్మిదవ తరగతికిని, ఆంధ్రసాహిత్య పరిషత్తు ప్రవేశపరీక్షకును, వాత్స్యగ్రంథముగు "తెలుగుతోరణమును పునర్ముద్రించినాము, వలయువారు, భారతీపుస్తక ప్రచురణాలయము బి.10-875 పుష్పబావులీనుండి పొందవచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక

ఉస్మానియా బి. ఏ. పరీక్ష ఫలితాలు

1952 ఏప్రిల్‌లో జరిగిన

ప్రథమ శ్రేణి

... ...

ద్వితీయ శ్రేణి

835 38 44 47 69 68 71 74
946 59 60 71 72 76 77 78 84
85 1003 11 3 14 23 58 61
69 70 79 80 96 97 98 1100
1 3 23 28 30 31 36 38 40 41
43 46 52 93 98 99 1201 9 23
26 43 1407 అండ్ 1510.

తృతీయ శ్రేణి

833 39 40 42 43 48 49 52
60 61 32 65 66 77 78 79 85 89
94 95 96 98 903 4 7 9 12 13 16
21 33 35 38 39 40 45 47 49 52
54 55 57 58 61 62 63 64 65 66
78 86 89 91 94 95 97 98 99 1000
2 5 22 24 29 44 45 46 47 48 49
50 51 53 54 55 56 57 59 62 63
72 76 77 78 81 84 86 88 89 90
92 93 94 95 99 1102 8 9 10 11
12 13 14 15 17 20 24 25 26 27
32 34 35 39 47 49 56 61 63 64
65 67 69 72 74 76 78 80 89 94
97 1103 4 11 13 15 21 24 25 33
38 39 52 55 61 62 65 69 72 1317
20 30 38 41 42 49 63 65 66 70
1400 22 27 31 34 36 62 76 82
86 87 89 1500 అండ్ 31.

ప్రాంతీయ లేక అనుబంధ భాషలలో తప్పినవారు

రెండవ తరగతి

911 అండ్ 983.

మూడవ తరగతి

834 86 910 15 19 20 23 24
53 67 70 93 1016 18 31 36 46
73 అండ్ 1234.

నాకు డీకంట్రోల్ యిష్టంలేదు

శ్రీ టి. టి. కృష్ణమాచారి అభిప్రాయం

బొంబాయి, జూన్ 18

పడిక్కడయిండియా కామర్స్ అండ్ చేంబర్ వారు విడుదలచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ భారతవాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తాను డీకంట్రోల్ విధానాన్ని స్థితిరేస్తున్నట్లు తెలిపారు. కంట్రోల్ ధాన్యాలధరలు కంట్రోల్ ధరలకన్న పడిపోయినప్పటికీకూడా కంట్రోళ్ళు ఎత్తివేయరాదని ఆయన అభిప్రాయపడ్డారు. కంట్రోళ్ళు ఎత్తివేయడం ద్వారా పట్టణాలకు ప్రమాదానికిగురవడం తప్పకిష్టంలేదని ఆయన అన్నారు.

మిగులు ప్రాంతాల్లో కూడా చౌకధాన్యం డిపోలు

మద్రాసు ప్రభుత్వపు క్రొత్త నిర్ణయం

మద్రాసు, జూన్ 17

మిగులు జిల్లాల్లో కొన్ని చోట్ల డీకంట్రోల్ వల్ల ధరలు పెరిగాయని రిపోర్టులు అందినందున ఆలాంటి ప్రదేశాల్లో చౌకధాన్యం డిపోలు తెరువవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగులు ప్రాంతాల్లో ఆదివారం నుండి రేషనింగు కార్డులు రద్దు చేయబడ్డాయి. మిగులు ప్రాంతాల్లో రేషన్ రద్దువల్ల అందరికీ మామూలు మార్కెట్టులో బియ్యం దొరకగలదని భావించబడింది. కాని అట్టి దేమీ జరుగకుండా వర్తకులు పరిస్థితిని దుర్వినియోగపరచుకోడానికి పూనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నందున ఆక్లిష్టతను తగ్గించేందుకు చౌకధాన్యం డిపోలు తెరవాల్సిందిగా ఉత్తర్వులివ్వబడ్డాయి. అందుకు అనుకూలంగా స్టాకుల్ని వశం చేసుకొని ప్రజలకు ధాన్యం అందించవలిసిందిగా చర్యల్ని తీసుకోడానికి కలెక్టరుకు ఆదేశాలివ్వబడ్డాయట.

అన్ని పక్షాలూ కలిసి ఒకే పక్షం

నిర్మాణం కావాలని ఆచార్య వినోబాభావే అభిప్రాయం

ఫతేపూర్, జూన్ 17

అన్ని రాజకీయపక్షాలను రద్దుపరిచి అన్నిపక్షాల కార్యకర్తలను కలిపి ఒక ఏకపక్షాన్ని ఏర్పాటు చేయాలని ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆచార్య వినోబాభావే తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈసందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నారు:

'ఒకేపక్షం నిర్మాణం కావాలంటే ఒకే అభిప్రాయం ఉండ నక్కరలేదు. 35 కోట్ల అభిప్రాయాలూ ఉండవచ్చును. కాని ప్రజల అభివృద్ధికొరకు ఒకే ఒకవిధానాన్ని, కార్యక్రమాన్నిమాత్రం అనుసరించవలసిన నేనుకోరుతున్నాను. అభిప్రాయాలరాపిడిని నేనుకోరుతానుగాని చర్యలలో విభిన్నతను; క్లిష్టతను అభిలషించలేను క్లిష్టతవల్ల, విభిన్నతవల్ల సంఘర్షణవల్ల సహజమే నాశనం కాగలదు. భారతదేశం ప్రకృతి సిద్ధంగానే గొప్పది. కాని ఆగొప్పదనాన్ని కాపాడుకోడానికి సమైక్యతకై మనం కృషి చేయాలి''

నారాయణ పేట మునిసిపాలిటీ

కాంగ్రెస్ గెలుపు

నారాయణ పేట జూన్ 17

నారాయణ పేట మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అన్ని స్థానాలకుపోటీచేస్తున్నది. ఇప్పటి వరకు పోటీలే కుండా కాంగ్రెస్ ఏది స్థానాలను గెలుచుకొన్నది. మిగతావిడు సీట్లకుజూన్ 21 తేదీన ఎన్నికలు జరగనున్నవి. కాంగ్రెస్ ఈస్థానాల న్నిటినిగెలువగల ననే నమ్మకంలో ఉన్నది.

మేఘనాథ సాహా మందలింపు

న్యూఢిల్లీ, జూన్ 18

పశ్చిమబెంగాల్‌నుండి పార్లమెంటుకు ఎన్నుకోబడిన స్వతంత్రసభ్యుడు మేఘనాథసాహా నేడు స్పీకర్ జి. వి. మావలంకర్ చే కొద్దిపాటి మందలింపునకు గురయ్యాడు. పురరాజవ్యవహారమంత్రిత్వశాఖ గ్రాంటుపై తనను మాట్లాడనివ్వలేదని సాహా గరమగా చూపుతూ స్పీకర్‌కు కనబడేటట్లు తన సీటులో నుండి లేచాడు. స్పీకర్ నెట్టనే ఆతనిని కూర్చోమన్నాడు. దానిపై మేఘనాథసాహా తనకు మాట్లాడడానికి హక్కుకలదని స్పీకర్ తాను లేచినప్పుడల్లా అవకాశం యివ్వడం లేదనీ, అందువల్ల స్పీకర్ ప్రవర్తనను తాను నిరసిస్తున్నానని అన్నాడు.

స్పీకర్ రూలింగ్ యిచ్చినప్పుడు దాన్ని అనుసరించాల్సిన బాధ్యత సభ్యునిమీద ఉన్నది. అతడు తప్పక అనుసరించాలి. అని చెబుతూ స్పీకర్ అనుసరించడానికి యిష్టం లేకపోతే చేయవిధానాలద్వారా స్పీకరును తొలగించడానికి ప్రయత్నించవచ్చునని అయినా అతడు పేరు ప్రస్తావించకుండా మేఘనాథసాహాను హెచ్చరించాడు.

గోలకొండ పత్రిక

సందనవారము సం॥ జ్యైష్ఠ బ॥ ౧౩ శుక్రవారము

ప్రజాసంస్థలకు ప్రభుత్వసహాయము

హైదరాబాద్ ప్రభుత్వము స్టేటువెలుపలి మరియు స్టేటు యొక్క ప్రజాసంస్థలకు జేయుచున్న ధనసహాయము యొక్క వివరాలు శాసనసభయొక్క ప్రశ్నోత్తర సమయంలో వెల్లడింపబడినవి. కేవలము విద్యాసంస్థలకే గాక హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో ని కొన్ని క్లబ్బులకుగూడ ప్రభుత్వ ధనసహాయము లభిస్తూయున్నట్లు వెల్లడింపబడినది. క్లబ్బులు కేవలము వినోద స్థలములు. ఆ వినోదాలలో పాల్గొనేవారిసంఖ్య మొత్తము జనాభాలో నత్యల్పము. అంతేకాక యెక్కువగా ఉన్నత వర్గాలకు చెందినవారే క్లబ్బులలోసభ్యులుగానుండుట అందరూ యెరిగిన విషయమే. కావున ప్రజాధనాన్ని కొందరి వినోదానికై వ్యయపరచుట యెంతమాత్రము సమంజసము కాజాలదు. క్లబ్బుల కివ్వబడుచున్న సుమారు 18 వేల మొత్తాన్ని యే విద్యాసంస్థకో, విద్యార్థిక్షేమసంస్థకో యిచ్చినయెడల ప్రజాధనము సద్వినియోగము కాగలదు. వినోదానికై క్లబ్బులకు వెళ్ళేవారు మరికొంతవ్యయాన్ని తమంతటతాము భరించే శక్తి గలిగియున్నారు. అట్టి శక్తి లేనివారు క్లబ్బులను చూసుకొనేవరు. దేశానికిలిగే నష్టమేమీ యుండబోదు.

ప్రస్తుతము వెల్లడింపబడిన ప్రకారము 1952 సెప్టెంబరు మాసాంతమువరకే యివ్వబడునని యు, ఆటుతరువాత ఆయా సంస్థలయొక్క గత మూడుసంవత్సరాల కార్యకలాపాలను పరిశీలించి ముందు నిర్ణయము చేయబడునని యు విద్యామంత్రి వివరించినారు. తిరిగి ప్రభుత్వగ్రాంటులు నిర్ణయించునపుడు ఆయాసంస్థలు తెలియజేసిన వివరాలమీదనే ఆధారపడక, ప్రభుత్వమువారు స్వయంగా అన్ని వివరాలు సేకరించి కేవలము గ్రాంటులకొరకే నిలచియున్న సంస్థలగ్రాంటులు నిలిపివేసి ప్రజాసేవచేయుచు అమితవ్యాప్తిగల సంస్థలకు ఉదారముగా గ్రాంటులివ్వవలెనని మేము కోరుచున్నాము.

హయిద్రాబాద్ స్టేటులో గ్రాంటు బడయుచున్న సంస్థల పట్టికను పరిశీలించినచో అందులో కొన్ని మత సంబంధమైనవి కానవస్తూయున్నవి. అట్టిసంస్థలకు సహాయముచేయుట లౌకిక ప్రభుత్వవిధానమై యుండరాదు. పోలీసు చర్యానంతరము ప్రభుత్వ విద్యావిధానము పూర్తి మార్పుజెంది ప్రాంతీయ భాషలకు ప్రాముఖ్యము నివ్వబడవలసి యున్నను ప్రాంతీయ భాషాసంస్థలకు తగిన ప్రోత్సాహము లభించుటలేదు. హయిద్రాబాద్ హిందీప్రచారసభకు 21 వేల విరాళము లభిస్తూయుండ ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, సారస్వతసభలకు 9 వేలు మాత్రమే లభిస్తూయున్నవి. హిందీ భాషా వ్యాప్తిచేయు బాధ్యత హయిద్రాబాద్ ప్రభుత్వముపై లేదు. ఈ బాధ్యత కేంద్రప్రభుత్వముపై నున్నది. అయినను హయిద్రాబాద్ స్టేటులో ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, భాషలకన్న హిందీకే స్టేటు ప్రభుత్వము అధికసహాయము చేయుచున్నది. ఈ విషయాన్ని గూర్చి శాసనసభలో వేయబడిన ప్రశ్నకు సరియైన సమాధానము లభించలేదు. హిందీ భాషావ్యాప్తికై హయిద్రాబాద్ ప్రభుత్వము యెంతమాత్రము తోడ్పడరాదని చెప్పుట మా అభిమతము కాదు. కాని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, సాహిత్య సభలకు లభించవలసిన సహాయములో పదవభాగమైన లభించుటలేదు. ఈ పరిస్థితి 1952 సెప్టెంబర్ తరువాత మారునని మేము ఆశిస్తున్నాము. ప్రాంతీయభాషలకు సంబంధించిన సారస్వతసభలు, అందులో ముఖ్యంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు, గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికై చేయుచున్న కృషిగురించి యెరుగనివారు లేరు. కేవలము తెలంగాణా జిల్లాలలోనేగాక మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలోనికి వ్యాపించి, 200 లకు పైగా శాఖలు గలిగియుండి, అక్షరాస్యత మొదలుకొని విశారద [బి. ఎ. లో సమానము] వరకు ప్రతి సంవత్సరము రెండు పర్యాయములు పెద్దయెత్తున పరీక్షలు జరుపుచు భాషాసేవ చేయుచున్న ఆంధ్ర సారస్వత పరిషత్తుకు తగినసహాయము చేయుభాధ్యత ప్రభుత్వముపైనున్నది. ఆంధ్ర సారస్వతపరిషత్తు కార్యక్రమములో పుస్తక ప్రచురణ, వయోజన విద్యావ్యాప్తి, పరిశోధన మున్నగు అంశాలు చేరియున్నవని తెలుసుకొనినయెడల పరిషత్తు చేయుచున్నకృషి కొంతవరకు తెలియగలదు. ఇంతవరకువరిషత్తునెరవేర్చినపని ప్రభుత్వ శాఖలద్వారా సాధించుటకు కొన్నిలక్షల రూపాయలు అవసరమై యుండెడివి. తగినసహాయము లభించినయెడల ఆంధ్రసారస్వతపరిషత్తు యిప్పటికన్న యెన్నోరెట్ల యెక్కువ సేవచేయగలదని మా విశ్వాసము. ప్రభుత్వమువారు అన్ని విషయాలను సరిగాపరిశీలించినయెడల ప్రజాధనాన్ని వృథాగా వ్యయపరచే సంస్థల గ్రాంటులనిల్పివేసి సరిగా పనిచేయుచున్న సంస్థల కధికగ్రాంటులిచ్చి ప్రస్తుతము వ్యయమయ్యేధనముతో యెక్కువమంది ప్రజలకు ఉపకారము కల్గించవచ్చును.

హైద్రాబాద్ స్టేటు వెలుపలిసంస్థలకు సుమారు రెండు లక్షల రూపాయలివ్వబడుచున్నవి. మన ఆర్థిక వ్యవహారాలు తబ్బిబ్బుగా నున్నకాలములో నీ వ్యయము సరియైనదా? అనే విషయాన్ని ఆలోచించవలసి యున్నది. మొత్తము కాకపోయినను ఇందులో ఒక లక్షరూపాయలైననను మిగిలించవచ్చును.

తిరిగి గ్రాంటు లిచ్చుటను పూర్వమీ విషయాలన్నియు దృష్టిలో నుంచుకోబడునని మేనువిశ్వసిస్తున్నాము.

హిందూస్తానీ హిందీ పరీక్ష ఫలితాలు

హయిద్రాబాద్, జూన్ 19

హిందూస్తానీ, హిందీపరీక్ష తరఫున జరిగినవిద్యాధర (మెట్రిక్) విద్యాధర (మిడిల్), విద్యాభ్యాస (ప్రమాణ) పరీక్షల ఫలితాలు యీ క్రింద యివ్వబడుతున్నాయి.

ప్రథమశ్రేణిలో:

విద్యావర

5 కైలాసచంద్రశర్మ, 13 ప్రకాశ పుష్పటూర్, 13 పర్థల్, 34 జైనోద్దీన్ జీలానీ. 154 ఆజిజోద్దీన్, 155 లక్ష్మీకాంత భావురావు. 158 జులేఖాదేవి గంలు ఉత్తీర్ణులయ్యారు.

ద్వితీయ శ్రేణి:

11 16 24 28 33 35 54 58 60 61 64 67 72 73 75 91 89 92 102 105 107 108 147 156 157.

తృతీయ శ్రేణి:

1 3 6 7 8 9 10 14 15 17 18 19 90 21 22 25 26 29 30 36 37 4. 43 44 45 46 47 48 49 50 52 55 57 59 65 66 69 71 74 76 80 82 83 86 87 88 90 91 93 94 97 98 99 100 101 104 111 113 114 115 116 117 118 123 124 125 126 128 129 130 13 132 133 134 138 139 140 14 142 143 144 146 149 150 151 152 153 159 160 161 162 163.

విద్యాధర

ప్రథమశ్రేణిలో

1, ఖదీజా బేగం, 5 వయ్యదా హాష్మీ, 121 మ. ఫారూఖ్, 127 భాజా ఫరీనోద్దీన్, 158 ముబారక్‌ఖాన్ పాల్ 271 పర్వతరాజ, 272 ప్రభాకర్, 275 హరిప్రసాద్‌లు 281, శ్రీకిషన్ ఉత్తీర్ణులయ్యారు.

ద్వితీయ శ్రేణి:

10 19 20 21 26 30 31 33 45 47 49 53 55 58 59 60 66 85 86 103 123 125 126 128 131 133 136 138 141 154 163 169 175 195 210 212 215 240 264 265 266 267 273 274 276 278 279 283 292 303 3 5.

తృతీయ శ్రేణి:

4 6 8 11 12 15 17 18 24 29 32 34 35 36 38 39 41 43 44 46 48 51 53 54 56 57 61 62 63 65 67 68 69 70 72 73 75 77 78 79 82 83 84 87 88 89 91 92 93 94 95 96 97 98 99 109 112 114 115 116 118 119 122 124 130 132 135 137 139 140 142 143 144 145 146 147 148 149 150 151 152 53 155 156 157 158 159 160 161 162 164 165 166 167 177 178 180 181 183 188 189 190 191 192 193 194 196 197 198 199 200 202 203 205 207 208 209 211 213 214 216 217 224 225 226 227 228 230 232 233 236 237 238 241 242 244 245 247 252 253 254 255 256 257 260 261 262 268 269 277 280 282 283 284 285 287 291 295 298 299 301 304 306.

విద్యాభ్యాస

ప్రథమశ్రేణి

1 4 6 7 44 48 51 52 54 55 58 63 64 65 66 67 68 71 73 74 75 83 99 100 101 108 113 114 117 127 129 131 132 133 136 137 142 144 145 146 148 150 151 153 154 155 156 157 158 181 189 190 191 192 195 202 203 206 207 208 209 210 211 213 214 215 218 219 220 221 229 230 231 242 290 306 315 316 317 320 341 344 345 347 348 351 357 358 359 367 368 370 372.

ద్వితీయ శ్రేణి:

2 24 33 34 37 38 39 41 42 43 45 46 47 53 57 60 61 70 71 79 82 84 90 92 93 97 102 104 105 106 107 109 111 112 116 119 121 135 138 152 163 177 179 180 184 185 186 188 194 197 198 199 212 232 233 238 239 240 243 276 278 279 281 282 284 286 294 305 308 313 314 318 319 321 324 331 333 336 337 338 339 340 341 343 349 351 353 355 356 361 363 364 369 374 377.

తృతీయ శ్రేణి:-

3 5 15 16 17 18 19 23 31 32 35 36 41 49 51 56 59 69 78 80 81 83 94 95 103 110 115 118 120 125 126 139 140 160 161 163 165 167 169 170 171 172 173 174 183 187 201 236 237 244 245 254 258 262 266 267 274 275 277 281 285 287 289 291 292 295 296 297 298 299 300 301 302 303 304 307 309 310 311 312 322 323 325 326 328 334 342 352 362 365 366 371 375 376 378 379 381.

"నైడోజిన్"

క్షయవ్యాధికి క్రొత్తఔషధం

బొంబాయి, జూన్ 19

న్యూయార్కులోని జి. ఆర్. స్క్విబ్‌లండ్ సన్సు కంపెనీ వారుతయారుచేసిన నైడోజిన్ అనే ఔషధం భారత ప్రభుత్వ ఆరోగ్య మంత్రిత్వశాఖ ద్వారాక్షయ వ్యాధిగ్రస్తులకు ఉపయోగం నిమిత్తం వివిధ క్షయ నివారణ కేంద్రాలకు, ఆసుపత్రులకు సప్లయి కావించబడుతున్నది. స్క్విబ్ సంస్థకు డిస్ట్రిబ్యూటర్లుగా బరోడాలోని మెసర్స్ కరభాయ్ కెమికల్స్ సంస్థ వ్యవహరిస్తున్నది. అధిక శీతోష్ణంగల దేశాలలో యీ ఔషధం ఉపయోగం పరిశీలించ బడేందుకు గాను యీనమూనా విరివిగా పంపుతున్నది.

ఈ క్రొత్త క్షయవ్యాధి నివారణౌషధాన్ని స్క్విబ్ సంస్థవారు గాఫరీరెక్ కనిపెట్టారు. ఈ నైడోజిన్ ఔషధం యీ యేడాది ఫిబ్రవరి నెలాఖరులో కనుగొనబడింది. డాక్టరు రెక్ కలకత్తాలో జరిగిన భారతీయ సైన్సు కాంగ్రెస్‌కు ప్రతినిధిగా గత జనవరిలో భారతదేశానికి వచ్చినప్పుడు దేశంలోని వివిధపరిశోధనా సంస్థలను సందర్శించాడు.

ప్రస్తుతం డాక్టరు రెక్ కనిపెట్టిన నైడోజిన్ అనే క్రొత్త ఔషధాన్ని స్క్విబ్ సంస్థవారు అమెరికాలోను, ఇండియాలోను ఒకే పర్యాయం అధికారికంగా విడుదలచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆఏర్పాట్లు పూర్తయి విడుదల ప్రకటింపబడిన పిమ్మట నైడోజిన్ ఔషధం భారతదేశంలో బరోడాయా కెమికల్స్ సంస్థద్వారా సప్లయి చేయబడుతుంది.

రివాల్వర్లు, పిస్తోళ్ళు

ఇండియాలో తయారికి ప్రయత్నాలు

న్యూఢిల్లీ, జూన్ 18

ప్రభుత్వ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల్లో రివాల్వర్లు, పిస్తోళ్ళు తయారుచేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయని నేడు పార్లమెంటు ప్రశ్నోత్తరాల సమయంలో హోంమంత్రి శ్రీకట్జూ తెలిపారు.

ఆయనే మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ 1952 ఏప్రిల్ 1 తేదీకు విడుదలకావింపబడిన డిపెన్సియాలలోరాష్ట్రశాసనసభలకు ఎన్నికైనవారు, 56 మంది పార్లమెంటుకు ఎన్నికైనవారు 12 మంది ఉన్నారు.

అభ్యుదయ సాధనకు

భారతీయుల కృషినిగూర్చి బాల్స్ వివరణ

వాషింగ్టన్, జూన్ 19

ప్రజాస్వామ్య సిద్ధాంతంపట్ల భారత ప్రజలయొక్కయు, ప్రభుత్వం యొక్కయు గాఢానురక్తిని గురించి, వారు పాటిస్తూన్న ప్రశంసనీయమైన పురోగమనాన్నిగురించి, ఇండియాలో అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ మొన్న గురువారంనాడు ప్రెసిడెంట్ ట్రూమన్‌కు వివరీకరించారు.

ప్రజాస్వామ్య స్వపరిపాలన పాఠశాలగా భారతదేశం పాటిస్తూన్న పోరాటాన్ని, ప్రత్యక్షంగా చూచి రావడానికి గాను అమెరికనులు ఇతోధికంగా భారతదేశానికి వెళ్ళాలని తాను కోరుతున్నట్టుకూడా ఆయన వెల్లడించారు.

కమ్యూనిజం ప్రవక్తి తెచ్చి, కమ్యూనిస్టుల కార్యతాంత్రికములైన నిర్లక్ష్య విధానాలను భారతప్రజలుసరిసిస్తున్నారని బౌల్స్ అన్నారు. ఇటీవలి ఎన్నికలలో నూటికి 5 వంతులకోట్లనుకమ్యూనిస్టులు సంపాదించలిగినప్పటికీ, ఇండియాలో యునైటెడ్ ఫ్రంటునుస్థాపించడానికి వారుచేసిన ప్రయత్నాలువిఫలమైపోయాయని ఆయన వివరించారు.

భారతదేశ భవిష్యత్తుచేత్తే 5 లేక 7 సంవత్సరాలలో పరిపూర్ణమవబడనున్న గ్రామీణాభ్యుదయ ప్రణాళిక పైనే ఆధారపడి ఉన్నదనికూడా అమెరికా రాయబారి అన్నారు.

సర్పూర్ మిల్లును కేంద్రం వశం చేసుకుంటుందా?

సలహాకై ప్లానింగ్ కమీషన్‌కు కేంద్రం నివేదన

హయిద్రాబాద్, జూన్ 19

హయిద్రాబాద్ రాష్ట్రంలోని రెండు ప్రముఖపరిశ్రమలు సిర్పూర్ పేపర్ మిల్లు, సిర్సిల్కు ఫ్యాక్టరీలను తీసుకొనే విషయంలో సలహా యివ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వం ప్లానింగు కమీషన్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో ప్రధాన పరిశ్రమలైన పేపరుమిల్లును; సిరసిల్కు ఫ్యాక్టరీని ఆమ్ముకోవడమగాని, మేనేజింగు ఏజన్సీ మరొకరికి దత్తంచేయడమగాని పనికి రాదని స్థానిక కాంగ్రెస్ పెద్దలు, పార్లమెంటు సభ్యులు భావిస్తున్నారని అభిజ్ఞవర్గాలు తెలుపుతున్నాయి.

ఈవిషయంలో కొందరు హయిద్రాబాదు పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రులతో సంప్రదింపులు జరిపారని, ఈపరిశ్రమల మానేజిమెంటు మార్పువిషయంలో ప్రజలు గ్రాతిహాల్యాన్ని కేంద్రానికి తెలిపారు. ప్రస్తుతం పరిశ్రమలనిమంత్రి ఒక వ్యక్తిమంత్రి ఉన్నందున రాష్ట్రప్రభుత్వం వాటిని వదులవేసేవిషయంలో కేంద్రమే వత్తిడిచేసుకొని వదులడం మెరుగని సూచించబడిందనికూడా తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వాలకుఎక్కువపేర్లు ఉండి, రాష్ట్రప్రభుత్వాలు నడుపలేని పరిశ్రమలను మరొకరికి దత్తంచేయడం విజాలీయం కావించడమేగాని, వేరు కాదనీ, అందువలన వాటిని కేంద్రం వశంచేసుకోడమే మంచిదనీ కొంతవరకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించినకూడా తెలుపబడుతున్నది. ఈవిషయం సలహాకొరకై ప్లానింగుకమీషన్‌కు నివేదించబడినట్లు, అది ఒప్పుకుంటే యీపరిశ్రమల్ని కేంద్రం నిర్వహించనున్నట్లు యొక్కడి నాయకులకు తెలుపబడినట్లు.

వస్త్రపు కంట్రోళ్లు తొలగవు

బొంబాయి, జూన్, 18

ప్రస్తుతం వస్త్రపు ధరలు చాలా వరకు పడిపోయినప్పటికి వస్త్రంపై కంట్రోలు తొలగించే అవకాశం ఏమాత్రం లేదని తెలుస్తున్నది.

వస్త్రపు డీ కంట్రోలును ఏమాత్రం సమర్థించకుండా ప్రస్తుతం తగ్గిపోయిన ధరలవల్ల ఏర్పడిన ప్రతిష్టంభనతొలగించడానికి ప్రభుత్వం పలనిందిగా వస్త్రపు కంట్రోళ్ళ కమిటీ నేడు యూనియన్ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని కలుసుకొని తెలిపింది. దేశంలో వస్త్రపు పంపిణీ విధానాన్ని యీ కమిటీ పరిశీలించి ప్రస్తుత విధానం ఏమాత్రం చెడర్పరాదని అభిప్రాయాన్ని వెల్లడించారు.

చైనా భూతల స్వర్గం

చైనావెళ్ళివచ్చిన జైన్ యార్జంగు వివరణ

హయిద్రాబాదు, జూన్ 18

చైనాకువెళ్ళిన భారత సాంస్కృతిక రాయబారివర్గంలోని సభ్యులకు నవాబ్ జైన్ యార్‌జంగ్ బహదూరు, డా॥ భగవాన్‌దాస్, గారలకు హయిదరాబాదు రోటరీక్లబ్ సమావేశంలో తాము చైనాలో పొందిన అనుభవాలను వివరించారు.

రోటరీక్లబ్ వారు ఏర్పాటు చేసిన తేనీరువేళానికి శ్రీ ఎల్.ఎన్. గుప్త గారధ్యక్షత వహించారు.

మొదట నవాబ్ జైన్ యార్జంగ్ మాట్లాడుచు చైనా పటము సహాయముతో చైనాజీవితాన్ని వివరించారు. నవాబ్ సాహెబ్ ఉపన్యాస సారాంశము యిది:-

చైనాలో మూ 40 రోజుల పర్యటన మా ప్రతినిధివర్గంలోని ప్రతి సభ్యునికి మరుపురాని మహోన్నతభరము. పనివారల సాంస్కృతి భవనాలు, విశ్రాంతి కేంద్రాలతో పర్యర్ల పరిస్థితులు చాల అభివృద్ధిచెందటంచూసి మేము ఆశ్చర్య చకితులమయ్యాము. చైనాలో పీపుల్స్ రిపబ్లిక్ స్థాపన అనంతరం జరిగిన పునర్నిర్మాణం ప్రశంసార్హమైనది. స్వేచ్ఛనుపొందిన తరువాత పనివారలకు గృహాలు, ఆస్పత్రులు, ఆసుపత్రులు సాంస్కృతిక భవనాలు నిర్మింపబడినాయి. మేము ఎక్కడకు వెళ్ళినా ప్రజలు, ప్రభుత్వం ఎంతో వినయపూర్వకంగా మాకు స్వాగతం ఇచ్చేవారు.

"ముందు చైనా చరిత్రను గురించి కొన్నిమాటలు చెప్పటం సమంజసం అని భావిస్తున్నాను. రిపబ్లిక్ చైనా నేడు ప్రపంచంలోని పెద్ద దేశాలలో ఒకటి. దాని వైశాల్యం 95,97,000 చదరపు కిలోమీటర్లు (అనగా ఐరోపా అంత) ఉన్నది. జనాభా 50 కోట్లు ఉన్నారు. దానికి భారతదేశంతో 2 వేల సంవత్సరాలనుండి స్నేహపూర్వక సంబంధాలున్నాయి. చైనాలో 1919 వ సంవత్సరంలో కమ్యూనిస్టుపార్టీ స్థాపింపబడింది. చైనాలోని నూతన ప్రజాస్వామ్య విప్లవానికి ఇది నాంది. ఈ విప్లవానికి మార్క్సిజం, లెనినిజం, మావ్-టు-సింగ్ సిద్ధాంతాలు ఆధారం. ఈవిప్లవాన్ని కార్మిక ప్రజలేనడిపించారు. మావ్-టు-సింగ్ నాయకత్వంలో చైనా పేదలు కష్టతరమయిన విప్లవయుద్ధాలనుచూసారు 1945 లో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో ప్రజాబలం చైనాను ఆక్రమించుకోవడానికి ఉద్యమించారు. చాంగ్‌కైషేక్ ప్రభుత్వాన్నిపడగొట్టి 1949 లో ఈప్రజాబలం విజయాన్ని సాధించిన తరువాత చైనా ప్రజారాజకీయసంస్థల సమావేశం పెకింగ్‌లో జరిగింది. అన్ని ప్రజాసంఘాలు, సర్కార్లు, రైతులు, ఉద్యోగులు, పారిశ్రామిక, వాణిజ్యనాయకులు మొత్తము 662 మందితమావేశంలోపాల్గొని మావో-సు-సింగ్ అధ్యక్షుడుగా కేంద్ర ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించారు.

"ఒక అధ్యక్షుడు, నలుగురు ఉపాధ్యక్షులు, 56 మంది కౌన్సిల్ సభ్యులతో కేంద్రచైనా పీపుల్స్ ప్రభుత్వం ఉంటుంది. రాజ్యాంగంలో భాగాన్ని తీసుకొని పార్టీలు 8,9 ఉన్నవి. ఉదాహరణకు కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీపార్టీ ఆఫ్ కోమింగ్ టాంగ్' చైనా డెమోక్రాటిక్ లీగ్, చైనాడెమోక్రాటిక్ నేషనల్ కన్‌స్ట్రక్షన్ లీగ్, చైనీస్ పెజంట్సు అండ్ వర్కర్స్‌డెమోక్రాటిక్ పార్టీ, చైనీస్ న్యూడెమోక్రాటిక్ యాక్షన్‌లీగ్ అనునవి పేర్కొనవచ్చును.

"రెండున్నర సంవత్సరాల స్వల్ప కాలంలో చైనాప్రజలు అద్భుత పరిణామాన్ని పొందుటకుకారణం- భూమి సంస్కరణలు పురుషులు, స్త్రీలు, పిల్లల ఆర్థిక ఆవశ్యకత ననుసరించి సక్రమంగా భూమిపంచడం జరిగింది. పెకింగ్ సమీపంలోని టాయిహాంగ్ పో (శాంతినిధి) అనే గ్రామానికి నేను వెళ్ళాను. అక్కడి గ్రామస్థులంతా పిల్లలతో మమేకానుభావంతయిచ్చారు. నేను గ్రామప్రభుత్వంతో బోర్డుగదిలో కూర్చున్నాను. ఈ ప్రభుత్వానికి ఒక అధ్యక్షుడు, ముగ్గురు ఉపాధ్యక్షులు, ఎనుమందుగురు సభ్యులు ఉన్నారు. గ్రామసంస్కరణల విషయమై ప్రతి మనిషికి ప్రత్యేకంగా డ్యూటీఉంటుంది. వారు విద్య, వైద్యసహాయం పరిపాలన, ఉత్పత్తి, రక్షణ, దేశపరిశ్రమలు వాణిజ్యంగమనించిచూస్తుంటారు. అందులో ఒకశిక్షాధ్యక్షురాలు స్త్రీ, స్త్రీలు, పిల్లలు కార్యకలాపాలను పరిశీలిస్తుంటుంది. ఈగ్రామంలో 430 కుటుంబాలు, 2055 జనాభాఉన్నారు. వారి ప్రధాన వృత్తిశాఖ కూరలనుపండించడం. వారు కాయగూరలను పెకింగ్‌కు సరఫరాచేస్తారు. ఈగ్రామంలో పోలీసులు లేరు. ఒక ప్రాథమిక పాఠశాల ఉంది. ఉపాధ్యాయులు ప్రభుత్వంచే నియమింపబడినవారు. 4 తరగతులు 161 మంది విద్యార్థులుఉన్నారు. గ్రామ కమిటీ రిపెన్యూ వసూలుచేసి అది ప్రభుత్వానికి పంపిస్తుంది. ఈప్రభుత్వస్థాపనకు పూర్వం రైతులకు చచ్చే భూమికి మారుగా భూమివస్తుంది. భూమి పురుషులు, స్త్రీలు. పిల్లలమధ్య సమానంగా పంచబడుతుంది. వ్యవసాయము ఎక్కువగా నూతుల ద్వారా జరుగుతుంది. పంటలు పండే ఋతువులో ఒక నర్సరీ తెరవబడుతుంది. పిల్లలను నర్సరీలో జాగ్రత్తగా చూస్తుంటారు. కొమింటాంగ్ కాలంలో రైతులకు రోజుకుఒకభోజనం లభించడంకష్టమైపోయేది. యిప్పుడు రోజుకు 3 సందు భోజనాలలభ్యమగుతాయి. ఈగ్రామములో 7మంది మిడ్‌వైఫులు ఉన్నారు. ఒక సంచార వైద్య దళం వారానికి 2, 3 పర్లు వస్తుటిస్తారు. అక్కడ ఒక కోఆపరేటివ్ స్టోర్స్ ఉంది. అది కమిటీ సభ్యులలో ఒకరిచే నడుపబడుతుంది. జీవితావసరాలన్నీ గ్రామస్తులు యిక్కడే కొనుక్కొంటారు.

"చైనా ప్రభుత్వం 10,000కు పైగా ఆరోగ్య కేంద్రాలను స్త్రీలకు పిల్లలకు దేశమంతటా స్థాపించింది. వారి ఆసుపత్రులు చాల సమర్థతతో నడుపబడుతాయి. వారు ప్రతిచోటా అనేక వైద్యశాలలు నిర్మిస్తున్నారు. నేను దురదృష్టవశాత్తు పెకింగ్‌లో జబ్బుపడి ఆసుపత్రిలో ఉన్నాను. అక్కడ సమర్థులైన డాక్టర్లు, నర్సులు ప్రతిరోగికి విశేషం శ్రద్ధతీసుకొంటారు.

"చైనావిశ్వవిద్యాలయాలలోవ్యాయామంతప్పనిసరిగా అభ్యసించవలసిస్తారు. యూనివర్సిటీకి తగినన్ని భవనాలు, జిమ్నాషియం, తగినసంఖ్యలో ఆటస్థలాలు హాస్టల్సు మొదలైనవన్నీ ఉంటాయి. పెకింగ్ యూనివర్సిటీ 30 వేల విద్యార్థులకు సౌకర్యం ఉంటుంది. విశ్వవిద్యాలయాలలో రైతులు, కార్మికుల పిల్లలే ఎక్కువగా పాల్గొంటారు. స్త్రీలుకూడ తగినసంఖ్యలో ఉంటారు.

